తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
14 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :




## గ్రూప్ 3 పరీక్ష పరీక్షకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**52 పరీక్ష కేంద్రాలు,19465 అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**





**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై డిపార్ట్మెంటల్ అధికారులు, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులు, రీజియనల్ కోఆర్డినేటర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీ, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ లు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల18 న పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం గేట్ లు ఉదయం 9.30 గంటలకు మూసి వేయనున్నట్లు తెలిపారు.

6లో..



## విద్యార్థులకు చట్టాలపై

# అవగాహన అవసరం

**జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 13 (జనం సాక్షి)**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ న్యాయ సేవాధికార సమస్థ కార్యదర్శి బి. రమేష్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం కేజీబీవీ జిన్నారం, గుమ్మడిదల, కాశీపూర్ పాఠశాలల్లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంలో బాగంగా న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల విద్యార్థులకు సూచించారు.

6లో..

## ప్రభుత్వ నిషేధిత గుట్కా అమలు ఉన్నట్టా..లేనట్టా..!

**మఖ్తల్ నవంబర్ 13 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో గుట్కా వ్యాపారం విచ్చల విడిగా కొనసాగుతుంది, స్థానిక సంత బజార్‌లో గల ఒక గుట్కా వ్యాపారి తాను ఇష్టాను సారంగా విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం చేస్తున్నాడు అని ప్రజలు అంటున్నారు, ఇంతకు ప్రభుత్వం గుట్కాలపై నిషేధం ఉందా లేదా అని ప్రశ్నిస్తున్నారు, ఇట్టి విషయంపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు అనేది ప్రజల్లో నెలకొంది, దీనికి కారణాలు ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కాబట్టి అధికారులు ఇట్టి విషయమై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.



## బాధితులకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

6లో..

**మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి**

## 19.58 లక్షల మొక్కలు నాటేందుకు

# లక్ష్యంగా పనిచేయాలి



**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో నవంబర్ 13 (జనంసాక్షి)**

వచ్చె సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మంచి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.

### ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు

వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఓపయోగ పడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# కోటి దీపోత్సవానికి తరలిన వాల్మీకి పూజారులు

**మల్దకల్ నవంబర్ 13 (జనంసాక్షి)**

హైదరాబాదులోని ఎన్టీఆర్ గార్డెన్‌లో ఎన్టీవీ వారి భక్తి టీవీ నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమంలో బుధవారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన విశిష్టత గురించి దేవాలయ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు మధుసూదనాచారి, రమేష్, ప్రసన్న, ఆనందశర్మ, వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.



# మల్లికార్జున ఆలయ నిర్మాణానికి రూ.1,16000 విరాళం

**జోగిపేట, నవంబర్13( జనం సాక్షి)'**

జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మల్లన్న కాలనీలో భక్తుల సహకారంతో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ మల్లికార్జున ఆలయ నిర్మాణానికి జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ సభ్యురాలు పులుగు లక్ష్మీబాయి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా రూ.లక్ష 16 వేలు అందించారు. కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కురుమ సంఘం సభ్యులు బుధవారం కౌన్సిలర్ నివాసానికి వెళ్లగా కౌన్సిలర్ కుమారుడైన మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్ రావు ఆలయ సభ్యులకు రూ.1,16000 వేలు విరాళంగా అందించారు. కమిటీ సభ్యులు కౌన్సిలర్ కు మల్లికార్జున ఆలయ రసీదును అందించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు గొర్లకాడి వెంకటేశం, ఎం. మల్లేశం, లక్ష్మణ్, కుమారస్వామి, లక్ష్మణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలను సందర్శించిన హేటేరో యాజమాన్యం

**మునిపల్లి,నవంబరు 13(జనం సాక్షి ):**

మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల పాఠశాలను బుధవారం నాడు హేటేరో యాజమాన్యం సందర్శించారు.పాఠశాలకు కావాల్సిన రిక్వాయిర్మెంట్స్‌ని విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డిజిటల్ తరగతులు బోదించుటకు అవసరమగు సామాగ్రి ఏర్పాటుకు సిఎస్ ఆర్ నిధులు అందజేస్తామని హేటేరో మేనేజర్ సుధాకర్ అన్నారు. ఆయన వెంట ఆ సంస్థ అధికారి రమణ, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మక్సూద్ పటేల్, పిఆర్ ఓలు పుల్లారెడ్డి, సురేందర్‌లు వున్నారు.

# ఈనెల 14వ తేదీ నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి

**మెదక్ బ్యూరో, నవంబర్ 13( జనం సాక్షి ):**

నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, మెదక్ లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన ఉదయం 11 గంటలకు బాలల దినోత్సవం దేశభక్తి గేయాలు పోటీ మరియు మ్యూజికల్ చైర్ పోటీ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15వ తేదీ పాటల పోటీ నిర్వహణ ఉంటుందని,16 వ తేదీన పుస్తక ప్రదర్శన, వ్యాచారచన పోటీ, క్రీడల ప్రాముఖ్యత,



పర్యావరణ పరిరక్షణ, ఇంటర్నెట్ ఉపయోగం సంబంధిత కార్యక్రమాలు, 17వ తేదీ ఆదివారం చదరంగం పోటీ, 18వ తేదీన వకృత్వ పోటీ, నేటి సమాజంలో గ్రంథాలయాలు పాత్ర, మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు, 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు, 20వ తేదీ ముగింపు సమావేశం లో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎస్ ఎస్ వంశీ కృష్ణ కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



# ఎక్కడి కక్కడే బిజెపి నాయకుల అరెస్ట్

## జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్ ఖండించిన నామాజీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామాన్ని సందర్శించేందుకు వెళుతున్న బిజెపి నాయకులను పోలీసులు ఎక్కడి కక్కదే అరెస్ట్ చేశారు. బుధవారం ఉదయం నారాయణపేట నుంచి బయలు దేరిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్యరాఘుపాల్, జిల్లా నాయకులు గోపాల్ రావు, వెంకటయ్యలను దామరిగిడ్డ మండల కేంద్రంలో పోలీసులు అడ్డుపడి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఓబీసీ మో ర్చా రాష్ట్ర నాయకుడు కే.శ్రీనివాసులు ఇతర నాయకులను కోటకొండలోని అధ్యక్షుని ఇంట్లోనే హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనలోనూ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు.అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సొంత నియోజకర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఎద్దేవా చేశారు. దీనికి డిఎం రేవంత్ రెడ్డి అనుభవించక తప్పదు అని హెచ్చరించారు.



# సాంప్రదాయ కళలకు పట్టు కొమ్మలు బాల కేంద్రాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సాంప్రదాయ కళలకు బాలకేంద్రాలు పట్టుకొమ్మాలని చాచా నెహ్రూకు చిన్నారులంటే ఎనలేని అభిమానమని మాజీ మార్కెట్ చేర్మెన్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు అన్నారు బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొనివివిధ పాఠశాలల విద్యార్థులకు బుధవారం బాలకేంద్రంలో కోనసాగుతున్న చిత్రాలేఖనం పోటీలలో పాల్గొన్న 60మంది చిన్నారులకు పండ్లు బ్రేడ్ బిస్కిట్ లను పంపిణి చేశారు,ఈ కార్యక్రమంలో బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, సంగ నర్సింహులు వసంత్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చేయాల్సింది అరెస్టులు కాదు...హామీల అమలు

## టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వి.రాములు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



ప్రభుత్వం చేయాల్సింది అక్రమ అరెస్టులు కాదని ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని నారాయణపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేపూర్ రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కనీస విచారణ చేయకుండా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డినీ అరెస్టు చేయడం దారుణం, అక్రమమని అన్నారు. అడుగడుగునా బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయ్యడం సబబు కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ సైన్యం బయలుదేరితే అక్రమ అరెస్టులు చేయడానికి జైళ్లు సరిపోవనీ అన్నారు. బిఆర్ఎస్‌కు కొట్లాట కొత్త ఏం కాదనీ నియంత పాలనలో తెలంగాణ ప్రజలు ఎంత కోల్పోతున్నాతో గమనిస్తూ ఉన్నారన్నారు మీ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు అక్రమ అరెస్టుల ను ఆపాలని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమ చేపడతామని స్పష్టం చేశారు.



# నేషనల్ అచీవ్ మెంట్ పరీక్షకు సంసిద్ధులను చేయాలి

**కొండపాక,నవంబరు,13(జనం సాక్షి):**

డిసెంబర్‌లో నిర్వహించే నేషనల్ అచీవ్ మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కుకునూరు పల్లి మండల ఎంఈఓ బి.సత్తయ్య ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని మాత్ పల్లి, హనుమాన నగర్ కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కోసం విద్యార్థులను ఏ విధంగా ప్రిపేర్ చేస్తున్నారని విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్వహించిన నమూనా పరీక్ష పేపర్లను పరిశీలించారు. ఇప్పటివరకు మూడు ప్రాక్టీస్ టెస్టులు జరిగాయని డిసెంబర్ లో ప్రధాన పరీక్ష జరుగుతుందన్నారు. 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ప్రతిరోజు ఆయా అంశాల్లో అవగాహన కల్పించి పరీక్షకు సంసిద్ధులను చేయాలన్నారు. ఈ పరీక్ష ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్‌సీఈఆర్‌టీ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్‌పి సంతోష్ తదితరులు ఉన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### రైతులు ఆందోళన పడవద్దు

### మెదక్ ఆర్డిఓ రమాదేవి

**మెదక్ బ్యూరో, నవంబర్ 13( జనం సాక్షి)**



రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి తెలిపారు. మంగళవారం మెదక్ మండలంలో మాచవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డిఓ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబందిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, నవంబర్ 13 (జనం సాక్షి):**

సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై సంబంధిత నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు నింపే విధానాన్ని క్షుణ్ణంగా నోడల్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పై నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ఫారములను నింపే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి, తప్పులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్‌లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని కొనుగోలు సమస్యలపై రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓపిడి శ్రీనివాసరావు, సిపిఓ బద్రీనాథ్, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా బాలికల పాఠశాలకు 40 లక్షలు మంజూరు

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కోహెడ నవంబర్ 13:( జనంసాక్షి):**

మండలం లోని తంగళ్ళపల్లి గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలకు 40 లక్షల రూపాయలు మంజూరు చేశారు.పాఠశాల నిర్మాణం జరిగినప్పటి నుండి పాఠశాల వైపు కన్నెత్తి చూడని గత ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు పడుకోవడానికి స్థలం అలాగే త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని సదరు విషయం పై స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి గతంలో తీసుకవెళ్లగా, మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. కాగా కలెక్టర్ ఆగష్టు నెల 6వ తేదీన అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారని,అదే సమయంలో అధికారులకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పాఠశాలలో అవసరమయ్యే అన్ని త్వరలో ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలి అని మంత్రి ఆదేశాలిచ్చారు. స్కూల్ కోసం డార్మెంటరీ, అలాగే త్రాగునీరు కొరకు 40 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రామ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు జీవిత, ప్రమాద బీమా పథకాలను వినియోగించుకోవాలి

### ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ రుద్ర తేజ

**బిజినేపల్లి నవంబర్ 13 (జనంసాక్షి)**



ప్రతి ఒక్కరు జీవిత, ప్రమాద బీమా పథకాలను వినియోగించు కోవాలి ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ రుద్రతేజ ప్రజలకు సూచించారు, బుధవారం మండల పరిధిలోని మంగనూరు ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన జన సురక్ష స్యాచురేషన్ క్యాంపుకు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జీవిత, ప్రమాద భీమా పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. 18-50 సంవత్సరాల లోపు వయసున్నవారు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, అలాగే 18-70 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవిత,ప్రమాద బీమాలకు ప్రీమియం చెల్లించడం వలన ప్రమాదవశాత్తు లేదా సాధారణ మరణ సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల ప్రమాద, జీవిత బీమా లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జరుపుల రూపేష్, ఎస్బిఐ మంగనూర్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయానికి మైక్ సెట్ వితరణ

**అచ్చంపేట నవంబర్13 (జనం సాక్షి)**

శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రం దాతల సహకారంతో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్నారు. బుధవారం ఆలయంలో అచ్చంపేటకు చెందిన కౌసల్య ఎలక్ట్రానిక్ దుకాణ యజమాని పులిజాల శ్రీనివాసులు ఆలయానికి 25 వేల విలువైన మైక్ సెట్ ను వితరణ చేశారు. చైర్మన్ బీరం మాధవరెడ్డి దాత కుటుంబ సభ్యులను ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఘనంగా సన్మానించారు.






## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్ నవంబర్ 13 (జనం సాక్షి)**

సిర్గాపూర్ మండలం బొక్కాస్ తండాకు చెందిన నార్యా నాయక్ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండడంతో ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 15,000 చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.అయన వెంట మాజీ ఎంపీటీసీ రాములు, వార్డు మెంబర్ విట్టల్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు పవర్ సింగ్, ప్రశాంత్ సాగర్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.



## తంగళ్ళపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కోహెడ నవంబర్ 13:(జనంసాక్షి):**

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల సహకారంతో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ చావడి వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సంపత్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులు గడ్డం స్వాతి 10,500 రూపాయలు, పొదిల లక్ష్మి 11,000 రూపాయలు,పులి ఉప్పలయ్య 21,000 రూపాయలు, కొత్తూరి రాజయ్య 10,000 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బండిపెల్లి నారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య, నాయకులు పాము శ్రీకాంత్, చిగిరి కొమురయ్య, ఇటిక్యాల రాజమౌళి,పిల్లి సత్యనారాయణ, పులి రాజు,బుర్ర రవి, మీడియా ఇంచార్జి మహ్మద్ అబ్దుల్ రఫీ, గాడిచర్ల సంపత్ కుమార్,గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మల్దకల్ దేవాలయం దర్శించుకున్న సిఐ

**మల్దకల్ నవంబర్ 13(జనంసాక్షి)**

మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం, చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ విశిష్టత జాతర ఉత్సవాల గురించి ఈవో సిఐకి వివరించారు.



## ఆడ శిశువును వదిలి వెళ్ళిన గుర్తుతెలియని దుండగులు

**కొండపాక,నవంబర్,11(జనంసాక్షి)**

మనుషుల్లో మానవత్వం నానాటికి నశించిపోతుంది. కనికరం అనే బావనే లేకుండా పోయింది. అభం శుభం తెలియని అప్పుడే పుట్టిన ఆడ శిశువును చెట్ల పొదల్లో వదిలి వెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని దుద్దెడ గ్రామ పల్లె వాడకట్టు సమీప చెట్ల పొదల్లో ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు వదిలిపెట్టి వెళ్లారు. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి వెంటనే 108కు సమాచారం అందించారు. ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్ పైలెట్ మల్లేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకొని పాపను అంబులెన్స్ లోకి తరలించి ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఉన్న డ్యూటీ డాక్టర్ గ్రీష్మ ఆస్పత్రి సిబ్బంది సమక్షంలో పాపను సురక్షితంగా అప్పగించామని 108 సిబ్బంది తెలిపారు.



## సీఎంఆర్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**కల్హేర్ నవంబర్ 12( జనం సాక్షి)**

కల్హేర్ మండల కేంద్రానికి చెందిన అల్లం అశోక్ ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.18,000 రూపాయల చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటిసి నరసింహారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సంగప్ప, తాజా మాజీ ఉప సర్పంచ్ సాయిలు, చంద్రయ్య, శంకర్ ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**కొండపాక,నవంబర్,13,జనం సాక్షి:**

మండలంలోని జప్తి నాచారం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్ బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేశం సహకారంతో క్వింటల్ బియ్యాన్ని మృతుడి కుటుంబానికి అందించారు. ఆయన వెంట ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, కిషన్, వీరబ్రహ్మం, కృష్ణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

# సర్వేకు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 13(జనంసాక్షి):**

కొల్లాపూర్ పట్టణం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్, పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణం వార్డ్ నెంబర్ 19లోని మరాఠీ కృష్ణయ్య ఇంటి దగ్గర జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను , ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. ఇంటి యజమానులు సహకరిస్తున్నారా అని ఏన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే కు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని



తెలియ జేశారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్‌ను ఉపయోగించాలని ఎన్యుమరేటర్ లకు సూచించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్‌లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని అన్నారు. ప్రతీ ఎన్యుమరేటర్ ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ బన్సీ లాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాహసిల్దార్ విష్ణువర్ధన్ రావు తదితరులు ఉన్నారు.

# పంచవటిలో..పద్మవ్యూహ కార్తీకదీపోత్సవం..!

**ఈ నెల15న కార్తీక పౌర్ణమి మహోత్సవం..!**

**న్యాల్ కల్, నవంబర్ 13, (జనం సాక్షి) :**

గరుడ గంగా (మంజీరా నది), ఉత్సవ పుణ్యక్షేత్రం, తెలంగాణ రాష్ట్రంలోని రెండవ శ్రీ సరస్వతీ దేవి బాసర క్షేత్రం, మంజీరా కుంభమేళ, పద్మవ్యూహ లక్ష్య దీపార్చన మహోత్సవ ఆధ్యాత్మిక క్షేత్రం పంచవటి కార్తీక పౌర్ణమి మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రాఘవపూర్ /హుమ్నాపూర్ గ్రామాల శివారులోని ఉత్సవ పుణ్యక్షేత్రం పంచవటి పీఠాధిపతి, సకల మత స్థాపకుడు శ్రీ కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో "పద్మవ్యూహ కార్తీక పౌర్ణమి లక్ష దీపోత్సవ కార్యక్రమం" చేపట్టేందుకు నిర్వాహ భక్తులు సర్వం సిద్ధం చేశారు.

**ఈ నెల15న కార్తీక పౌర్ణమి..!**

**పద్మవ్యూహ లక్షదీపార్చన..!**

నెల15, శుక్రవారం కార్తీక పౌర్ణమి శుభదినం కావడంతో స్థానిక భక్తులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మంజీరా నదులు గంగా స్నానాలు ఆచరించి శ్రీ సరస్వతీ దేవిని దర్శించుకుని పద్మవ్యూహ లక్షదీపార్చన కార్యక్రమాలు పాల్గొంటారు. ఉదయం సూర్యోదయానికి ముందే మంజీరా నదిలో వేలాది భక్తులు గంగమ్మ తల్లికి కార్తీక దీపార్చన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు చేపడతారు. పంచవటి క్షేత్రంలో వైదిక రత్న అయ్యప్ప స్వామి పర్యవేక్షణలో వేద పండితుల బృందం చేత ఉదయం మంత్రోచ్ఛరణల మధ్య రుద్రాభిషేకం,రుద్ర హోమాం,చండీయాగం, పూర్ణాహుతి, సాయంత్రం పద్మవ్యూహ కార్తీక దీపోత్సవ (లక్ష దీపాలు) కార్యక్రమాన్ని



చేపడతారు. మంజీరా నదీతీరం, పంచ పటేశ్వర్ నుండి పంచవటి క్షేత్రం వరకు భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తారు. పంచవటి క్షేత్రం నుండి భక్తులు ప్రత్యేకంగా ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం పద్మవ్యూహ కార్తీక దీపోత్సవాన్ని చేపట్టనున్నారు. వందలాది భక్తులు ఏకంగా లక్ష దీపాలను వెలిగించి ప్రదక్షిణలు చేసున్నారు. కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హద్నూరు ఎస్సై చెల్లా రాజశేఖర్ పర్యవేక్షణలో గస్తీ చేపట్టనున్నారు.

# ధాన్యం కొనుగోలు చేయనందున రైతుల కష్టాలు

**సీపీఐ నేతల ఆవేదన**

**వనపర్తి,నవంబర్13(జనంసాక్షి):**

కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ధాన్యం కొనక రైతులు కష్టాలు పడుతున్నారని, వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీరామ్ డిమాండ్ చేశారు. బుధవారం పానగల్ మండలం కేతేపల్లి రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వెంటనే కొనుగోలు చేయాలని నాయకులు రైతులు కొద్దిసేపు నినాదాలు ఇచ్చి నిరసన తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. కేతేపల్లి ధాన్యం కేంద్రంలో ఒడ్లు పోసి 25 రోజులు అవుతున్నా పలకరించే నాథుడు లేరన్నారు. ధాన్యం ఆరబెట్టేందుకు కిందపరిచే పడాల ను అద్దెకు



తెచ్చుకున్నారని వాటి అద్దె పెరిగిపోతుందన్నారు. రోజు వొడ్లను ఆరబెట్టటం , వర్షం చినుకులు పడటంతో మళ్లీ కుప్పలు చేస్తున్నడంతో చేతులకు బొబ్బలు వచ్చాయని పలువురు రైతులు చేతులను చూపారన్నారు. మంగళవారంరాత్రి వర్షం పడితే నిద్ర లేకుండా కుప్పలు కట్టామని చెప్పారన్నారు. ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. శ్రీరంగాపురం, వనపర్తి ప్రాంతాల నుంచి బాయిల్డ్ రైస్ మిల్లర్లు కొనుగోలుకు వచ్చారని, ఆలస్యమైతే తక్కువకైన అమ్ముతామని వారుచెప్పారన్నారు. వర్షం వస్తే కప్పేందుకు టార్పల్లిండ్లు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నా ఎక్కడ ఒక్క టోర్పలిన్ ఇవ్వలేదన్నారు. కేంద్రం వద్ద నీడ కోసం టెంట్లు లేక, ఎండకు మాడుతున్నారన్నారు. తాగునీటి వసతి లేదన్నారు. అన్ని కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతులతో ధాన్యం కేంద్రాల వద్ద ధర్నా, రోడ్లపై రాస్తారోకో చేస్తామన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దంగు కుర్మయ్య, మాజీ గ్రామ శాఖ కార్యదర్శి అంజి, సీనియర్ నాయకులు కాకం చిన్న నారాయణ, కురువ హనుమంతు, చిన్న కుర్మయ్య, ఎలగొడ్డు రాముడు, నరసింహ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

**జిన్నారం నవంబర్ 13(జనంసాక్షి)**

పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కేంద్ర పార్టీ కార్యాలయంలో గుమ్మడిదల మండల శక్తి కేంద్రాల ఇన్చార్జులు ఆపై స్థాయి నాయకుల సమావేశం మండల ప్రెసిడెంట్ పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వాడి వేడిగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీన్పూర్ కౌన్సిలర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని



బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో 200 మందిని పూర్తిచేసి క్రియశీల సభ్యత్వాన్ని పూర్తి చేసేలా కృషి చేయాలని చెప్పారు. తర్వాత నూతన మండల కమిటీఅధ్యక్షులను, బూత్ అధ్యక్షులను ఎన్నుకుని బూత్ కమిటీ పూర్తి చేయాలన్నారు. అలాగే సభ్యత్వాల పనితీరును పరిశీలనలో శక్తి కేంద్రాల ఇన్చార్జిలను ఒకరికొకరులను ఇన్చార్జిగా గ్రామాలకు వెళ్లి పరిశీలించాలని మండల కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుశ్యామల అంజిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కావలి ఐలేష్, ప్రధాన కార్యదర్శిలు భాస్కర్ గౌడ్, రామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ ముదిరాజ్ విజయ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు




## 10.3కిలోల గంజాయి స్వాధీనం

**తూప్రాన్ నవంబర్ 13( జనం సాక్షి):**

మనోహర మండలం జీడిపల్లి గ్రామ శివారులో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద10.300 కిలోల ఎండు గంజాయిని పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. గంజాయిని విక్రయిస్తూ పట్టుబడిన వ్యక్తిని గంజాయి నిల్వ ఉంచిన మరో వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో వివరించారు బుధవారం జీడిపల్లి చౌరస్తా అండర్ బ్రిడ్జి వద్ద ఒక వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం తో ఎస్ఐ సుభాష్ గౌడ్ సిబ్బందితో కలిసి వెల్లగా పోలీసులను చూసి నిందితుడు చేతిలో ఉన్న గంజాయి బ్యాగును పొదల్లో పడేసి పారిపోతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా పడేసిన సంచిని తనిఖీ చేయగా 1 కిలో గంజాయి ఉండడంతో నిందితుడు రంజన్ కుమార్ ను అదుపులోకి తీసుకొని విచారించినట్లు చెప్పారు ముప్పిరెడ్డిపల్లి శివారులోని తన స్నేహితుడు శ్రీధర్ సాహు వద్దకు తీసుకెళ్లగా శ్రీధర్ సాహు ని పట్టుకుని విచారంచగా రూమ్‌లో దాచిన 9కిలోల 300గ్రాముల గంజాయి మొత్తం 10కిలోల 300 గ్రాములు స్వాధీనం చేసుకుని ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ వివరించారు. వారి నుండి 2సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని నిండుతులను రిమాండ్‌కి తరలించినట్లు ఎస్పి తెలిపారు. గంజాయి కేసును చెదించిన తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సీఐ రంగా కృష్ణ,ఎస్ఐ సుభాష్ గౌడ్ కానిస్టేబుల్‌లను ఎస్పి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ

## జిల్లా వ్యాప్తంగా 124 పాఠశాలల్లో మూడు నెలల పాటు కరాటే శిక్షణ

**మక్తల్ నవంబర్ 13 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ- విద్యార్థులకు ఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో.. మూడు నెలల పాటు ఉచితంగా కరాటే శిక్షణ అందించడం జరుగుతుందని.. అందులో భాగంగా మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం



గోపాలచారి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 124 పాఠశాలలను ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. కరాటే కోచులకు గౌరవభృతిని అందించి.. విద్యార్థినిలకు పూర్తి ఉచితంగా కరాటే శిక్షణను అందిస్తోందని, విద్యార్థినిలు ఏదైనా ఆపత్కర సమయాలలో తమను తాము రక్షించుకునే విధంగా కరాటే శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. మూడు నెలల పాటు, వారానికి మూడుసార్లు కరాటే శిక్షణ ఉంటుందని.. విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కరాటే మాస్టర్ సయ్యద్ ఇస్మాయిల్ విద్యార్థినిలకు కరాటే శిక్షణలో భాగంగా మెళకువలను నేర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ టింగిలి పద్మమ్మ, పిఈటి రాజేశ్వరి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌పై పెట్టిన వస్తువులను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**తూప్రాన్ నవంబర్ 13(జనంసాక్షి):**

తూప్రా మున్సిపల్ కేంద్రంలో ఫుట్పాత్‌పై వ్యాపారస్తులు ఆక్రమించి ఫుట్పాత్ పై పెట్టిన వస్తువులను తూప్రాన్ మున్సిపల్ సిబ్బంది తొలగి చర్యలు చేపట్టారు. ఫుట్పాత్ను మరియు రోడ్డును ఆక్రమించిన తోపుడు బండ్లు పేరుతో వార్తకు స్పందనగా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది వ్యాపారస్తులు ఉంచిన ఉప్పు ఇతర బస్తాలను తొలగింపు చర్యలు చేపట్టారు. ఫుట్పాత్ పై ఎలాంటి వస్తువులు పెట్టరాదని తమ దుకాణాలలో పెట్టుకొని వికరించుకోవాలని వారు సూచించారు. రోడ్డుపై ఫుట్పాతిపై పెట్టిన చిన్న చిన్న వ్యాపారస్తులు తోపుడుబండ్ల వారికి వారం రోజులలో తొలగించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దుకాణాలలో ప్లాస్టిక్ బ్యాగులను నిషేధమని నిబంధనలను ఉన్న ప్లాస్టిక్ బ్యాగులను వాడాలని దుకాణాల దారులక




తెలిపినట్లు చెప్పారు.

# ఎంప్లాయ్ ఐడి నెంబర్స్ అందజేసిన పీఅర్‌టియుటిఎస్

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి)**

మండలం కున్సి, ఖాన్ దొడ్డి, ఆలంపల్లి, గ్రామ పాఠశాలల నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి నెంబర్స్ అందజేసిన పీఅర్‌టియుటిఎస్, కృష్ణ మండల అధ్యక్షులు శ్రీ దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు శ్రీ నల్లే శివరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు



శ్రీ పి రాఘవేంద్ర, సర్వీస్ ప్రారంభం నుండే చక్కగా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు శ్రీమతి పద్మలత, ఉపాధ్యాయులు మోహన్, అనిత, అశోక్, రవి తేజ, అనిల్ కుమార్, శివాజీ, శరణ బసవ, పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలించిన ఎంపీడీవో జానయ్య

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి)**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎంపిడిఓ జానయ్య పరిశీలించి, తగు సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. సర్వే చేసేందుకు



వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమాల్లో కార్యదర్శి మహేష్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన యువనేత సాగర్ షేట్కార్

**నాగల్గిద్ద నవంబర్ 13 (జనంసాక్షి)**

మనుర్ మండల పరిధిలోని బోరంచ గ్రామ నికి చెందిన భూమయ్య కు రూ. 36500/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం యువనేత సాగర్ షేట్కార్ అందించారు. అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా



అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, మాజీ నారాయణ, శివకాంత్ పటేల్, శివయ్య స్వామి, కాలేద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి

**సిద్దిపేట బ్యూరో 13 (జనం సాక్షి )**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ నవీన్ మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీస్ ఉద్యోగం పట్టుదలతో సంపాదించి, అదే పట్టు దలతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూన్న నవీన్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# మల్కాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**తూప్రాన్ నవంబర్ 13( జనం సాక్షి):**

తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి నట్లు పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ తెలిపారు. గర్భకోశ వ్యాధులను లను గుర్తించి చికిత్స చేసినట్లు తెలిపారు. 60 పైగా ఆవులలో 30కి పైగా నల్ల పశువులలో చికిత్స చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు ఉచితంగా వేసినట్లు తెలిపారు. ఈ. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు తూప్రాన్ పశువైద్యశాల, సత్యనారాయణ గోపాలమిత్ర పర్యవేక్షకుడు, పశు వైద్య సిబ్బంది, కృష్ణ కుమార్, జూనియర్ వైద్య అధికారి, లింగమూర్తి పశు వైద్య సహాయకుడు, గోపాలమిత్ర అశోక్ శేఖర్, సిబ్బంది జహీదా, కృష్ణ, సత్యనారాయణ ,నిస్సార్ పాల్గొన్నారు.



## బాధితులకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 13 (జనం సాక్షి)**
ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన మల్లేశంకు సీఎం సహాయనిది చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుంది అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిదామోదర రాజనర్సింహ జిల్లాలోని అనేకమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందించి ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లాగౌడ్, రేగోటి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించల న్నారు. పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సబండ వర్గాలకు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి బ్యూరో నవంబర్ 13 (జనంసాక్షి)**
రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా ఆమోదబద్ధంగా నడుస్తుందని కొన్ని రాజకీయ ప్రతిపక్షాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను గమనించాలని తెలిపారు ఉద్దేశపూర్వకంగానే బిఆర్ఎస్ పార్టీ గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు నాలుగు సంవత్సరాల తర్వాత ప్రజా సమస్యల పైన నాటి ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తే పసిగుండు ప్రభుత్వాన్ని పనిచేయని ఇస్తలేరు అన్న వీరు సంవత్సరం కూడా కూడా కాక మొదలే ఉచిత విద్యుత్తు ఉచిత ప్రయాణం బడుగు బలహీన వర్గాల



పిల్లల హాస్టల్ చార్జీల పెంపు రైతు రుణమాఫీ ఇచ్చిన మాట తూచే తప్పకుండా అధికారికంగా నేటి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఒడ్లకు 500 బోనస్ 500 కే గ్యాస్ సిలిండర్ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు భవిష్యత్తులో ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా పూర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు మరగడం ఉండదని విపక్షాలు ఎగిసిపడుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజవర్గంలో బారాస మాజీ ప్రజాప్రతినిధులు కొంతమంది బారాస కార్యకర్తలను రెచ్చగొట్టి కలెక్టర్ పైన ఇతర ప్రభుత్వ అధికారుల పైన దాడి చేయించారని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో విద్య వైద్య ఆరోగ్య ఉపాధి రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ప్రతిపక్షాలు ప్రజలకు అవసరమయ్యే సూచనలను సలహాలను ఇవ్వాలి అని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల రవి బీసీల అధ్యక్షులు యాదయ్య ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు వనపర్తి పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కదిరి రాములు శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ వివాద అధ్యక్షులు వేణాచారి, ఎంప్లాయిస్ విభాగఅధ్యక్షులు ఎండి సమద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు రాములు, రేవల్లి నాయకులు గోపాల్పేట్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండలం వ్యవసాయ విభాగ అధ్యక్షులు హరి కుమార్ రెడ్డి గారు మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 19 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవర్ధన్ సాగర్



**వనపర్తి,నవంబర్13(జనంసాక్షి):**
నవంబర్ 14 నుంచి 19 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా లను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవర్ధన్ సాగర్ బుధవారం తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ గ్రంథాలయ వారోత్సవా లను వనపర్తి జిల్లా గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు భాగంగా వివిధ రకాల కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గోవర్ధన్ సాగర్ తెలిపారు. ఈనెల 14న దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ బాలల దినోత్సవం సందర్భంగా మరియు ఈ నెల 19న భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధా నమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదిన పురస్కరించుకొని అనేక కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయాల పట్ల సామాన్య ప్రజలతో సైతం విద్యార్థులకు మేధావులకు గ్రంథా లయాల పట్ల అవగాహన కల్పించడమే కాక పుస్తకాల అవగాహన కలిగించడం ఈ గ్రంథాలయాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు, వారం రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్ర మంలో జిల్లాలోని విద్యావంతులు మేధా వులు వివిధ పాఠశాలలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథా లయం వనపర్తి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రంథాలయాల్లో సమా జానికి ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలు కథలు ,రచనలు కవిత్వాలతో పాటు అన్ని రకాల మేధాశక్తిని పెంచే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ రకాల దినపత్రికలతో విద్యావంతులకు, మేధావు లకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా గ్రంథాలయంలో అన్ని సౌకర్యా లు కల్పించడం జరిగిందని చైర్మన్ గోవర్ధన్ తెలిపారు. గ్రంథాలయ వారోత్స వాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 25న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

**మక్తల్ నవంబర్ 13 (జనంసాక్షి)**
పట్టణ కేంద్రంలోనిశ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో ధర్మ రక్ష నిధి భవద్గీత కంఠస్థ పోటీలు కరా పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ స్థాయి శ్రీ మత్ భగవద్గీత శ్లోకల కంఠస్థ పోటీలు ఈనెల 25న ఉదయం 9:30 కు షిరిడి సత్యసాయి మందిరము రాయచూరు రోడ్డు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని దైవభక్తిని అందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ మత్ భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించుతున్నది. విద్యార్థులలో స్వచ్ఛమైన ఉచ్చరణ శక్తిని పెరగడమే కాక మానసిక భౌదీక వికాస్వమునకు భగవద్గీత పట్టణము ఉపయోగపడుతున్నది ఈ సంవత్సరము కూడా పంచమాధ్యాయం కర్మ సన్యాస యోగంలోని విద్యార్థులకు శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించుచున్నాము. వివిధ పాఠశాలలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చుని శిశు స్థాయి వారు పూర్వ శిశు ఒకటి రెండు తరగతులు వారు ఒకటవ శ్లోకం నుంచి



అయిదవ శ్లోకం వరకు, ప్రాథమిక స్థాయి వారు మూడు నుండి ఐదవ తరగతి వారు ఒకటవ శ్లోకం నుండి పది శ్లోకాలు, మద్యమిక స్థాయి వారు ఆరు నుండి ఏడవ తరగతి వారు ఒకటవ శ్లోకం నుండి పదిహేను శ్లోకాలు, ఉన్నత స్థాయి వారు ఎనిమిది నుండి పది తరగతి, కళాశాల స్థాయి వారు ఒకటవ శ్లోకం నుండి ఇరవైతొమ్మిది శ్లోకాలు, కంఠస్థం చేయాల్సి ఉంటుందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ ప్రచండ సంయోజక్ పసుపుల భీమేష్ వి. హెచ్. పి పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు. బజరంగ్ దళ్ ప్రఖండ సాహసంయోజక్ రాహుల్, ధర్మరక్షణ ప్రముఖ్ పసుపుల శివ ఇతరతులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు

**మల్దకల్ నవంబర్ 13(జనం సాక్షి)**
గద్వాల్ జిల్లా కేంద్రంలో బాలురు ఉన్నత పాఠశాలలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన బుధవారం జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు విజయవంతంగా ముగిశాయి. జిల్లాలోని మొత్తం 13 మండలాలనుంచి 26 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపన్యాస పోటీల వల్ల విద్యార్థులలో పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలు, పోటీ పరీక్షలు ఎదుర్కొనే ధైర్యం, పోటీ వాతావరణం విద్యార్థులకు ఉపన్యాస పోటీలలో విద్యార్థులు భవిష్యత్తులో మంచి నైతిక విలువలు గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులే రేపు కాబోయే ఓటర్లు కావున ఇప్పటినుంచి విద్యార్థులకు ఓట్ల గురించి ఉచితల గురించి సరైన అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఉపన్యాస పోటీలు నిర్వహించామన్నారు. జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల విజేతలు మొదటి బహుమతి5016 దాత రమేష్ స్పోర్ట్స్ గద్వాల, మంజులునోబుల్ స్కూల్ గద్వాల్ రెండవ బహుమతి3016,-దాతఅవని శ్రీ,మనీషా ధరూర్, మూడవ బహుమతి2016 దాతచంద్ర శేఖర్ తుమ్మలపల్లి శివ




నాగరాజుహరిజన వాడ, నాల్గవ బహుమతి1016 దాతఆశ్రయ ఫౌండేషన్ స్పందన బిజ్వరాం, ఐదవ బహుమతి516దాత గ్రామ స్వరాజ్యంసర్వర్ ఐజ ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేల్,నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్,అమరేందర్ రెడ్డి, బుచ్చన్న, జిల్లా సోషల్ ఉపాధ్యాయులు రాజు, రామచంద్రుడు, ఈదన్న, నాగరాజు, శ్రీహరి, రాజు సాగర్, జనార్ధన్, పరశురాం, లింగారెడ్డి, మద్దిలేటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్లెట్ లు,పెన్ డ్రైవ్ లు, బ్లూ టూత్ డివైస్ లు, రిస్ట్ వాచ్ క్యాలుక్ లెటర్‌లు, లాగ్ టేబిల్‌లు, వ్యాలేట్‌లు, లూజ్ షీట్ లు, పర్స్ లు,నాట్స్, రికార్డింగ్ పరికరాలు తీసుకు వెళ్ళ రాదని తెలిపారు. జిల్లాలో మహబూబ్ నగర్, దేవరకద్ర లో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు, గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణకు ఇద్దరు రీజియనల్ కో ఆర్డినేటర్ లను నియమించినట్లు, రీజియనల్ కో ఆర్డినేటర్ -1 ఐదు రూట్ లు, 25 సెంటర్‌లు, రీజియనల్ కో ఆర్డినేటర్ -2 ఐదు రూట్‌లు 27 సెంటర్ లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థుల నుండి ఇన్విజిలేటర్ ఓ.ఎం.అర్ పత్రాలు తీసుకున్న తర్వాత ఉదయం 12.30 గంటలకు, సాయంత్రం 5.30 గంటల తర్వాతనే పరీక్ష హాల్ నుండి బయటికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. ప్రతి అభ్యర్థి బయో మెట్రిక్ హాజరు క్యాప్చర్ చేయాలని అన్నారు. ఐడెంటిపికేషన్ అధికారులు మెయిన్ గేట్ వద్ద హాల్ టికెట్ లు చెక్ చేసి అభ్యర్థులను మాత్రమే లోపలికి పంపించాలని తెలిపారు. హాల్ టికెట్‌పై తాజాగా అంటించిన ఫోటో ఉందా చెక్ చేయాలని అన్నారు. ఐడెంటిపికేషన్ అధికారులు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ హాల్ టికెట్ పై ఉన్న ఫోటో ఒకరే అని నిర్ధరించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఅర్ఓ కెవివి రవి కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ అన్ని స్థానాలో పోటీ

**నారాయణఖేడ్: నవంబర్ 13 (జనం సాక్షి)**
రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు బీజేపీ సైనికులు సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా నాయకులు బస్వారాజ్ పాటిల్, జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వారాజ్ పాటిల్, పత్రి రామకృష్ణ మాట్లాడుతూ రాబోయేది రామ రాజ్యమే అని అన్నారు.



రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలో బీజేపీ పార్టీ గెలుస్తుందని ధీమావ్యక్తం చేశారు. నరేంద్రమోడీ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. బీజేపీ కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలనీ కోరారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాగేష్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, టౌన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సచిన్, సాగుణాకర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, సీనియర్ నాయకులు అరుణ్ రాజ్, సిద్దయ్య స్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సాయి సాగర్, మహాదేవ్, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నాందేవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల్‌లో మానసిక వేదనతో మహిళ ఆత్మహత్య"..!



**న్యాల్ కల్, నవంబర్ 13, (జనం సాక్షి) :**

గత కొంతకాలంగా మానసిక వేదనకు అనారోగ్యం తోడవడంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. కుటుంబీకులు, హద్దునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన చిల్ల ముత్యమ్మ (40)ను మండలంలోని హద్దునూర్ గ్రామానికి చెందిన జగప్పకు వివాహం జరిగింది. గత కొంతకాలంగా అన్యోన్యంగా కలిసి జీవనం సాగించారు. ఐతే గత కొంత కాలంగా జగప్ప భార్య ముత్యమ్మ మానసిక వేదన, అనారోగ్యంతో బాధపడుతూ తల్లిదండ్రుల స్వగ్రామమైన రేజింతల్‌లో తల్లిదండ్రుల కుటుంబీకుల వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తోంది. మానసిక వేదనకు గురై బుధవారం ఉదయం రేజింతల్ గ్రామ శివారులోని రైతు సంగమేశ్వర్ వ్యవసాయ పొలంలోని ఓ వేప చెట్టుకు తన చీర చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పూనుకుంది. మృతురాలి సోదరుడు బేగరి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే

**చారకొండ, నవంబరు 13 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో కొనసాగుతుంది. బుధవారం మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్యూమరేటర్లకు కేటాయించిన జాబిత వారిగా సమగ్ర వివరాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన సర్వేలో 2,633 ఇండ్లు సర్వే పూర్తయిందని అన్నారు. ఇంటి యజమానులు తమ వద్ద ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకం, రేషన్ కార్డు ఉంచుకొని ఎన్యూమరేటర్లకు సహకరించాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తప్పులు లేకుండా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ ఎన్యూమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దు

### ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి

**మక్తల్ నవంబర్ 13 (జనంసాక్షి)**
ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక కుటుంబ సర్వేను ఆసరాగా తీసుకొని కొంత మంది సైబర్ నేరగాళ్లు మీ చరవానికి ఓటిపి వచ్చిందని ఓటీపీని మాకు చెప్తే మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్తారని ఆలాంటి వాటికి మోసపోవద్దని తెలిపారు. ఎలాంటి ఓటీపీలను ఏటీఎం నెంబర్లను, ఆధార్ నెంబర్లను గుర్తు తెలియని వ్యక్తులు చరవని ద్వారా అడిగిన ఎవరు కూడా మీకు సంబంధించిన వివరాలను ఇవ్వొద్దని ఎస్ఐ మండల ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపవద్దని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పకుండా ఉపయోగించాలని వాహనదారులకు తెలిపారు. వాహనాలకు సంబంధించి తగిన పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## టెంకాయవేలంపాట 22 లక్షల 11,000

**మల్దకల్ నవంబర్ 13 (జనం సాక్షి)**
మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం టెంకాయలు, తలనీలాలుబహిరంగ వేలం పాటలు నిర్వహించగా టెంకాయలు అమ్ముకొని హక్కును పూజారి వెంకటేశ్వర్లు రూ 22,11,111లకు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ4,56,111లు అదనంగా ఆదాయం సమకూరింది. అలాగే తలనీలాలు ప్రోగు చేసుకొని హక్కును గుంటూరు వాస్తవ్యులు దాసరి రామకృష్ణ రూ3,05,000లకు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము 22 వేల ఆదాయము తగ్గిందని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వాహణ అధికారి ఎం సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టెండరు పర్యవేక్షకులు వెంకటేశ్వర్, చింతరేవుల కార్య నిర్వహణ అధికారి కవిత,అనిల్ పట్వారి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నూనె కుమార్

**కొండపాక,నవంబర్,13(జనం సాక్షి):**
కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన సంపంగి లక్ష్మి రూ. 45వేలు రాంపల్లి గ్రామానికి చెందిన పూడెం ప్రజ్వల 17వేలు రూపాయల చెక్కులను బుధవారం బి,ఆర్,స్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతు వైద్యానికి ఏదైనా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే చికిత్స కు ముందు అయితే ఎల్ఓసి ద్వారా ఆర్థిక నిధులు సమకూరెందుకు అవకాశం ఉన్నదని, ఒకవేళ చికిత్స జరిగిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ది పొందే అవకాశం ఉన్నదని ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బారాస యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడుబాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, నాయకులు బసవరాజు నవీన్ చందు, గాధగోని రాకేష్ గౌడ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, దయ్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు అందజేత

**అల్లాదుర్గం నవంబర్ 13 (జనంసాక్షి)**
పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం అల్లాదుర్గం మండలశాఖ ఆధ్వర్యంలో 2024 నూతన ఉపాధ్యాయులకు బుధవారం సర్వీస్ పుస్తకాలు, ఎంప్లాయిస్ ఐడి లును మండల విద్యాధికారి ధనుంజయ చేతుల మీదుగా అందజేశారు. పిఆర్‌టియు అధ్యక్షులు జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డి కానుకగా సర్వీస్ పుస్తకాలను నూతన ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు ఏలాంటి సమస్య వచ్చిన పిఆర్‌టియు వెన్నంటే ఉండి అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి రంజా నాయక్, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, మండల నాయకులు అలీముద్దీన్ ,రాజు ,గోవర్ధన్ నాగభూషణం, రాజేశ్వర్, కృష్ణ శివ శంకర్, వీరప్ప, స్వప్న, ప్రవంతి, లావణ్యతో పాటు నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ధరూర్ జాతరకు పాదయాత్రగా భక్తులు..!

**న్యాల్ కల్, నవంబర్ 13, (జనం సాక్షి) :**
వికారాబాద్ జిల్లా, దారూర్ క్రైస్తవ జాతరకు భక్తులు భారీగా పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ నెల 11న ప్రారంభమైన జాతర 17 ఆదివారం వరకు వారం రోజుల పాటు జాతర కొనసాగనుంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రైస్తవ భక్తులతో పాటు కర్ణాటకలోని బీదర్ కు చెందిన వేలాదిమంది భక్తులు బుధవారం పాదయాత్రగా బయలు దేరారు. దాదాపు 100 కిలో మీటర్ కు పైగా భక్తులు కాలినడకన గంగ్వార్, జహీరాబాద్ మీదుగా దారూర్ కు బయలు దేరారు. పాదయాత్రగా వస్తున్న భక్తులకు గంగ్వార్, కొత్తూరు గ్రామాల వద్ద పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. త్రాగు నీటిని, ఫలాలను అందజేశారు. యువతి యువకులతో పాటు చిన్నారులు సైతం పాదయాత్రగా బయలు దేరారు. దారూర్ జాతర ఉత్సవ వద్దకు చేరుకొని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి






**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ధాన్యం, పత్తి కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి సర్వే, గ్రూప్ -3 పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పి డి. జానకి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17, 18న జరిగే గ్రూప్-3 పరీక్షలను పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ షీట్ల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం, ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు అంశాలను పరిశీలించాలని సీఎస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని, దొడ్డు వడ్లు కలవకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, వివరాలు నమోదు చేసిన, 48 గంటలు వ్యవధిలో నగదు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికంగా రద్దీ ఉండకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. రెగ్యులర్ గా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ఉన్నత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియపై వచ్చే వ్యతిరేక వార్తలకు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్లు పత్తి పంట కొనుగోలుపై సైతం శ్రద్ధ వహించాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు. సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని అన్నారు. నవంబర్16 నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించాలని సిఎస్ తెలిపారు. డేటా ఎంట్రీ కోసం గుర్తించిన ఆపరేటర్లు, కంప్యూటర్ సిస్టం మొదలగు ఏర్పాట్ల వివరాల నివేదికలను సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, 5 లక్షల 36 వేల 395 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు.



## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన వీపనగండ్ల ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ జట్టు

**వీపనగండ్ల నవంబర్ 14 (జనం సాక్షి).**

పానుగల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో లీగ్ మ్యాచ్ ల పోటీల నుండి అద్భుతమైన ప్రతిభతో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి 30 వేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీ కైవసం చేసుకున్నారు. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో తాడిపత్రి గ్రామంతో తలపడి ద్వితీయ స్థానం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ మాట్లాడుతూ... మా క్రీడాకారులు ప్రారంభం మ్యాచ్ నుండి అద్భుతంగా ఆడుతూ సమిష్టి కృషితో ఈ విజయం లభించిందని అన్నారు. విజయాన్ని అందుకున్న క్రికెట్ జట్టుకు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా అధికారులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎస్జిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం

**వెల్దుర్తి నవంబర్ 13 (జనంసాక్షి)**



రంగారెడ్డి జిల్లాలోరైతులతో ప్రజాస్వామ్యబద్ధంగాప్రజల అభిప్రాయాలు సేకరణకు వెళ్లిన జిల్లాపాలనాధికారి, జిల్లా యంత్రాంగంపై రైతులుదాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్జిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారదులుగా ఉన్న అధికారులపై ఇటువంటి దాడులు చేయడంహేయమైన చర్యని తెలిపారుఅధికారంలో ఉన్న అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దాడులను ప్రోత్సహించకూడదని తెలిపారు. ప్రజలఅవసరాలను తెలుసుకొని ప్రజలతరుపున ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దాడులు చేయడం అమానుషమన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**పుల్కల్, నవంబర్ 13 (జనంసాక్షి) :**



మండలంలోని గల గొంగ్లూరు గ్రామంలో బుధవారం నాడు అదే గ్రామానికి చెందిన అశోక్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి స్వామి హాజరయ్యి, స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజను మాలాధారణ వేసిన భక్తులు ఘనంగా స్వామియే శరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్ప స్వాముల భక్తితో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహపడిపూజ మహొత్స వానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ రాంచంద్రారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలు చైతన్యం కావాలి..!

### బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



బీసీలు చైతన్యవంతం కావాలని, ఎన్నో ఏళ్లుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నామని ఇప్పుడు పరిస్థితులు బీసీ వాదానికి అనుకూలంగా ఉన్నాయని, ఐక్యమత్యంతో పోరాడి అధికారాన్ని సాధించుకోవాలని బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు రాజ్యాధికారం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ పేరుతో నాలుగు శాతం లేని వాళ్ళు 10% రిజర్వేషన్ పొందుతున్నారని, ఎస్సీ, ఎస్టీలకు వాళ్ళ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇస్తున్నారని, కానీ బీసీలకు మాత్రం 27% అమలు చేస్తూ మోసం చేస్తున్నారన్నారని అన్నారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన సామాజిక తెలంగాణకు ఇంకా దూరంగానే ఉన్నామని, బీసీలలో నాయకత్వ లక్షణాలున్న లీడర్లు పుట్టుకొస్తున్నారని, భవిష్యత్తులో అధికారం దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. బీసీ వాదం తెలంగాణలో చాప కింద నీరులా విస్తరిస్తున్నదని, రాబోవు రెండు మూడు సంవత్సరాలలో తెలంగాణలో బీసీ వాదం కింద పలు బీసీ పార్టీలు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. గతంలో బీసీలలో కొంత నాయకత్వ లోపాలు ఉండేవని, ఇప్పుడు కొత్తతరం యువ నాయకత్వం ముందుకొస్తుందని భవిష్యత్తులో బీసీలదే అధికారమని ఆయన దృశ్యం చెప్పారు. తెలంగాణలో అన్ని వాదాలు ఉన్నాయని కానీ బీసీ వాదం మాత్రం లేదని, 134 కులాలతో బీసీ సమూహం ఉంది కాబట్టి మనమందరం ఒకటే కులమని, అదే బీసీ కులమన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ మాట్లాడుతూ బీసీలందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరు బిసి భావజాల వ్యాప్తినీ సమాజంలోకి తీసుకెళ్లాలన్నారు. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో బీసీలు చాలా అన్యాయానికి గురవుతున్నారని, భవిష్యత్తులో బీసీలు అధికార దిశగా అడుగులు వేయాలని, అప్పుడే ఉన్నత ఉద్యోగాల్లో సరియైన న్యాయం దక్కుతుందన్నారు. అనంతరం సభాధ్యక్షులు, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ బీసీలు ప్రశ్నిస్తే, మాట్లాడితే అవి తిట్లుగా భావిస్తున్నారని, భవిష్యత్తులో వచ్చేది బీసీల రాజ్యమే అని అన్నారు. ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా రవికుమార్ ప్రజాపతి హాజరు కాగా, ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, స్వాతంత్ర సమరయోధుడు వకీల్ భీమయ్య, సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, శివాని, శివలీల, బాలమని తదితరులు పాల్గొన్నారు.

## మండల నాయకుడి జన్మదిన వేడుకలకు హాజరైన శ్రీపురం నాయకులు

**నర్వ (జనంసాక్షి):**



నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో,నిన్న రాత్రి కాంగ్రెస్ మండల ప్రసిడెంట్ బీసం చెన్నయ్య సాగర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు, జిల్లా మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శాసనసభ ఎన్నికల్లో ముందుండి నడిపించి పార్టీని గెలిపించిన నాయకుడికి ఏమ్మెల్యే పక్కనున్న ఆత్మీయ ఫోటోను బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సుదర్శన్ గౌడ్, రాములు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, శివ నజీర్ భీమ్ రెడ్డి, కల్వాల్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.